ఆర్‌టీఐహెచ్‌లో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రారంభం

అమరావతి, ఆంధ్రప్రభ: రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)లో కృత్రిమ మేధస్సు, డీప్ టెక్ రంగాలను అభివృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రం అందుబాటులోకి వచ్చింది. దీన్ని మంగళవారం ఆర్‌టీఐహెచ్ సీఈఓ. పి.ధాత్రిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రాన్ని దేశంలో ప్రముఖ ఏఐ ఆవిష్కరణల కేంద్రంగా తీర్చి దిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మార్కెట్ యాక్సెస్, సాంకేతిక పరిజ్ఞాన వాణిజ్యీకరణకు అవసరమైన సహకారాన్ని అందించడంతో పాటు విద్య, పరిశోధన సంస్థలతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ధాత్రి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బూట్ స్ట్రాప్ సీఈఓ అనంత్ కుమార్, తమిళ నాడు ఏఐ సమాఖ్య ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఓ. ఆర్టిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సీపీ డెవలపర్స్ ఫేక్ ప్రచారంపై టీటీడీ ఆగ్రహం

తిరుమల, ఆంధ్రప్రభ ప్రతినిధి: తిరుపతి హైవేలో ప్లాట్లు కొనుగోలు చేస్తే జీవితాంతం శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తామంటూ సోషల్ మీడియాలో ఎస్‌సీపీ డెవలపర్స్ పేరుతో కొందరు చేస్తున్న ప్రచారాన్ని టీటీడీ ఖండించింది. ఇలాంటి రీల్స్‌తో టీటీడీకి సంబంధం లేదని స్పష్టంచేసింది. శ్రీవారి దర్శనానికి సంబంధించిన అన్ని విధానాలు, మార్గదర్శకాల ప్రకారమే అమలులో ఉంటాయి. ఏవైనా వ్యక్తులు లేదా సంస్థలు భక్తులను ఆకర్షించేందుకు టీటీడీ పేరు, శ్రీవారి పేరు, దర్శనాల పేరును ఉపయోగించి తప్పుడు ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమైన చర్యని, ఇటువంటి తప్పుడు ప్రకటనలు, సోషల్ మీడియా రీల్స్, వాణిజ్య ప్రకటనలను నమ్మి మోసపోవద్దని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది. కాగా, సదరు ప్రకటనను పరిశోధించే క్రమంలో ఆ సంస్థ వ్యాపార ప్రకటనను సోషల్‌మీడియా నుంచి తీసివేసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. అయినప్పటికీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తాజా ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని టీటీడీ ఒక ప్రకటనలో పేర్కొంది.

డీఎస్సీ అక్రమాలపై హైకోర్టులో వైసీపీ ఎమ్మెల్సీ పిల్

అమరావతి, ఆంధ్రప్రభ: మెగా డీఎస్సీ-2025 నియామకాల్లో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. నియామకాలకు సంబంధించిన రికార్డులు, సర్టిఫికెట్లు, జవాబు పత్రాలు, ఇతర ఆధారాలను భద్రపరచాలని, డీఎస్సీ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలపై సీబీఐతో ప్రాథమిక విచారణ జరిపించాలని పిటిషన్‌లో కోరారు. అర్హత ఆధారంగా కాకుండా కొందరికి ప్రయోజనం చేకూరేలా నియామకాలు జరిగాయని, పరీక్షల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపించారు. జిల్లాల వారీగా పూర్తి మెరిట్, రోస్టర్ జాబితాలను వెల్లడించాలని, స్పోర్ట్స్ కోటాలో జరిగిన అక్రమ నియామకాలను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. లక్షలాది నిరుద్యోగ యువత ప్రయోజనాల కోసమే ఈ వ్యాజ్యం దాఖలు చేసినట్లు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

అటవీ సంరక్షణలో.. టెక్నాలజీ!

- నిఘా శాటిలైట్లు, డ్రోన్ల వినియోగం • సాంకేతికతతో అడవులకు నిఘా • ఏఐతోనూ అటవీ సంరక్షణకు చర్యలు • రేడియో కాలర్‌తో వన్యప్రాణుల ట్రాకింగ్ • సరికొత్తగా శాటిలైట్ ఫైర్ అలర్ట్ వ్యవస్థలు • జీపీఎస్ లొకేషన్‌తో మొక్కల పెంపకంపై నిఘా

అమరావతి, ఆంధ్రప్రభ: అడవుల సంరక్షణలో ఆంధ్ర ప్రదేశ్ అటవీశాఖ అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. శాటిలైట్లు, జీఐఎస్, జీపీఎస్, డీజీపీఎస్, డ్రోన్లు, రిమోట్ సెన్సింగ్, లైడార్, కృత్రిమ మేధ (ఏఐ) వంటి సాంకేతికతతో అడవులను 24 గంటలూ పర్యవేక్షిస్తూ ఆక్రమణలు, అగ్ని ప్రమాదాలు, వన్యప్రాణుల సంచారం, అటవీ మార్పులను రియల్‌టైమ్‌లో గుర్తిస్తోంది. జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) ద్వారా అటవీ సరిహద్దులు, చెట్ల రకాలు, వర్షపాతం, భూభాగ స్వరూపం, వన్యప్రాణుల సంచార మార్గాలు, అటవీ నేలల వివరాలను డిజిటల్ మ్యాప్‌ల రూపంలో నమోదు చేస్తున్నారు.

డీజీపీఎస్ సాయంతో అటవీ భూముల సరిహద్దులను కచ్చితంగా గుర్తించి ఆక్రమణలను గుర్తించే అవకాశం ఏర్పడింది. శాటిలైట్లు, డ్రోన్ల ద్వారా అడవుల్లో మార్పులు, అగ్నిప్రమాదాలు, చెట్ల ఆరోగ్యం, నేల తేమ, నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. శాటిలైట్ ఆధారిత ఫైర్ అలర్ట్ వ్యవస్థతో అగ్నిప్రమాదాలను ముందు గానే గుర్తించి అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. అలాగే జీఐఎస్, ఏఐ ఆధారంగా పులులు, ఏనుగులు వంటి వన్యప్రాణుల సంచారాన్ని పర్యవేక్షిస్తూ మానవ-వన్యప్రాణుల ఘర్షణలను తగ్గించే చర్యలు చేపడుతున్నారు. భవిష్యత్తులో డ్రోన్ స్వార్మ్‌లు, హైపర్‌స్పెక్ట్రల్ శాటిలైట్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), ఏఐ ఆధారిత హెచ్చరిక వ్యవస్థలు, రియల్ టైమ్ డిజిటల్ ఫారెస్ట్ కంట్రోల్ రూమ్‌లను మరింత విస్తృతంగా వినియోగించి అటవీ సంరక్షణను బలోపేతం చేయనున్నట్లు అటవీశాఖ తెలిపింది.

రానున్న రోజుల్లో అత్యాధునిక సాంకేతికతతో రక్షణ..

ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మార్గదర్శకంలో అటవీశాఖలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నాం. ఇప్పటికే శాటిలైట్ ద్వారా సమాచారం తీసుకుని నిరంతరం నిఘా ఉంచుతున్నాం. భవిష్యత్తులో డ్రోన్ స్వార్మ్‌లు, హైపర్‌స్పెక్ట్రల్ శాటిలైట్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సెన్సర్లు, ఆటోమేటెడ్ కెమెరా ట్రాప్‌లు, ఏఐ ఆధారిత ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, రియల్‌టైమ్ డిజిటల్ ఫారెస్ట్ కంట్రోల్ రూమ్‌లు అటవీ నిర్వహణలో మరింత విస్తృతంగా ఉపయోగంలోకి రానున్నట్లు ఏపీ అటవీ దళాల అధిపతి, ముఖ్య ప్రధాన అటవీ సంరక్షణాధికారి డాక్టర్ చలపతిరావు తెలిపారు.

కాలుష్య నియంత్రణ మండలి డీపీసీ పునర్వ్యవస్థీకరణ

- జేసీఈ ఈ వంటి ఉన్నత పోస్టుల పదోన్నతులకు కొత్త కమిటీ

అమరావతి, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ)లో జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ (జేసీఈఈ), అత్యున్నత స్థాయి పోస్టులకు పదోన్నతుల కోసం అభ్యర్థుల ఎంపిక చేసే శాఖాపరమైన పదోన్నతుల కమిటీ (డీపీసీ) ని ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈమేరకు మంగళవారం పర్యావరణ, అటవీశాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ 2026 ఆగస్టు 27 నుంచి రెండేళ్లపాటు అమల్లో ఉంటుంది. పదోన్నతులకు అర్హులైన అభ్యర్థుల ఎంపికను ఈ కమిటీ చేపట్టనుంది.

ఐదుగురితో కమిటీ

డీపీసీకి పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి/ ముఖ్య కార్యదర్శి/ ప్రభుత్వ కార్యదర్శి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. పరిశ్రమల శాఖ కమిషనర్, ప్రజారోగ్య విభాగం ఇంజినీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా ఉంటారు. సాధారణ పరిపాలన శాఖలో సర్వీసుల అంశాలను పర్యవేక్షించే అదనపు కార్యదర్శి/ సంయుక్త కార్యదర్శి/ ఉప కార్యదర్శి మరో సభ్యుడిగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి కమిటీకి సభ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

కర్ణాటకలో దారుణం

- భార్యను ఉరివేసి చంపిన భర్త • ఆమె కుటుంబ సభ్యులకు వీడియో కాల్

బెంగళూరు: కర్ణాటకలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను ఉరివేసి చంపేశాడు. పైగా భార్య చనిపోతున్న దృశ్యాన్ని చూడమంటూ ఆమె తల్లిదండ్రులకు వీడియో కాల్ చేసి హైరానా కల్లా ప్రదర్శించాడు. ఈ ఘటన బంగళకోట్ జిల్లాలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. నిందితుడు ప్రవీణ్‌కు భాగ్యశ్రీ అనే మహిళతో కొంతకాలం క్రితం పెళ్లి జరిగింది. అయితే, పెళ్లైనప్పటి నుంచి అతడికి ఆమెపై అనుమానం ఉండేది. మరొకరితో వివాహేతర సంబంధం ఉందని సందేహించే వాడు. దీంతో అనేకసార్లు భార్యా భర్తల మధ్య ఘర్షణలు జరిగాయి. తరచూ తిడుతూ, కొడుతూ ఉండటంతో భర్త వేధింపులను తట్టుకోలేక ఆమె పుట్టింటికి వెళ్తూవుండేది. మళ్లీ కొద్ది రోజులకు తిరిగొచ్చేది. అలా, ఇటీవల కూడా పుట్టింటికి వెళ్లింది. అత్తగారింటికి వెళ్లిన ప్రవీణ్, కలిసుంటామని నమ్మబలికాడు. అతడి మాటలు నమ్మిన భాగ్యశ్రీ కుటుంబ సభ్యులు ఆమెను అతడితో పంపించేందుకు అంగీకరించారు. దీంతో సోమవారం ఉదయమే భాగ్యశ్రీ తన భర్త వద్దకు వెళ్లింది. అదే రోజు రాత్రి భార్యను కొట్టిన ప్రవీణ్, దుప్పటితో ఉరివేశాడు. ఆమె గిలగిలా కొట్టుకుంటుండగా అత్తమామలకు వీడియో కాల్ చేశాడు. భాగ్యశ్రీ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేశారు.

ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి రూ.12.6 కోట్లు

అమరావతి, ఆంధ్రప్రభ: ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన భవన నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.12.60 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్దేశిత హెడ్ ఆఫ్ అకౌంట్ కింద ఈ నిధులను కేటాయించారు. తదుపరి చర్యలు చేపట్టాల్సిందిగా ఉన్నత విద్యాశాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

అటవీశాఖ మాజీ బీట్ అధికారిపై విచారణ ముమ్మరం

అమరావతి, ఆంధ్రప్రభ: కర్నూలు సర్కిల్ ధోన్ రేంజ్ బనగానపల్లి సెక్షన్ పరిధిలోని జీఏ బాద్ బీట్‌లో చేపట్టిన మొక్కల పెంపకం పనుల్లో గుర్తించిన అక్రమాలపై రిటైర్డ్ ఫారెస్ట్ బీట్ అధికారి గురుమూర్తిపై విచారణను ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. గురుమూర్తిపై క్రమశిక్షణ చర్యలు ప్రారంభించిన ప్రభుత్వం, ఇప్పటికే జిల్లా అటవీ అధికారి శ్యామలను విచారణ అధికారిగా నియమించింది. తాజాగా విచారణ అధికారికి ప్రభుత్వ తరఫున కేసును సమర్పించేందుకు ప్రియాంకను ప్రజెంటింగ్ ఆఫీసర్‌గా నియమించింది.

ఆయుర్వేద కళాశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం

- 28 మంది విద్యార్థులు అస్వస్థత.. చికిత్స అనంతరం డిశ్చార్జ్

తిరుపతి హెల్త్, ఆంధ్రప్రభ: శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. హాస్టల్‌లో భోజనం చేసిన 28 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 20మంది బాలికలు, 8 మంది బాలురు ఉండగా, వారిని టీటీడీ సెంట్రల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అనంతరం అందరూ కోలుకోవడంతో డిశ్చార్జ్ చేశారు. స్విమ్స్ సెంట్రల్ కిచెన్ నుంచి సరఫరా చేసిన ఆహారం కారణంగానే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. హాస్టల్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యత సరిగా లేదని విద్యార్థులు ఆరోపించారు. ఘటనపై అధికారులు విచారణ చేపట్టి, కిచెన్‌లో పరిశుభ్రత, ఆహార తయారీ, నిల్వ విధానాలను పరిశీలించారు. ఆహార నమూనాలను పరీక్షలకు పంపించినట్లు తెలిపారు. టీటీడీ జేఈవో శరత్ ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులను పరామర్శించి, పూర్తి నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

పోలీసుల అదుపులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్,ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి: శిక్షణలో ఉన్న తోటి మహిళా ఐపీఎస్ పై లైంగిక వేధింపులకు పాలపడ్డారన్న ఆరోపణలపై ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని సైబరాబాద్ పోలీసులు మంగళవారం సాయంత్రం హైదరాబాద్ శివారులో అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉదయ్ ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు నాలుగు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. కాగా, తనపై అత్తాపూర్ ఠాణాలో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉదయ్ దాఖలు వేసిన పిటిషన్‌పై విచారణ బుధవారం హైకోర్టులో జరగనుంది. మరోవైపు తనపై వచ్చిన ఫిర్యాదులు, ప్రచారాలు అవాస్తవమంటూ ఉదయ్ కృష్ణారెడ్డి ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. చట్టంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, న్యాయం గెలుస్తుందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో 1,599 పాఠశాలల్లో నైపుణ్య శిక్షణ

- సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు

అమరావతి, ఆంధ్రప్రభ : రాష్ట్రవ్యాప్తంగా 1,599 ప్రభుత్వ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులకు నైపుణ్య విద్యను అందిస్తున్నామని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఎన్‌సీఈఆర్ టీ రూపొందించిన కౌశల్ బోధ్ పాఠ్యాంశాన్ని 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ప్రీ-వొకేషనల్ విద్యగా సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడలో మూడు రోజుల రాష్ట్రస్థాయి కీ రిసోర్స్ పర్సన్స్ (కేఆర్‌పీ) శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీడీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి తన చదువు పూర్తయి బయటకు వచ్చే సమయానికి కనీసం ఒక వృత్తి నైపుణ్యాన్ని తప్పనిసరిగా నేర్చుకునేలా తీర్చిదిద్దడమే సమగ్ర శిక్ష ప్రధాన లక్ష్యమన్నారు.

సీఐ నాగరాజు రిమాండ్ ఆగస్టు 11 వరకు పొడిగింపు

- క్వాష్ పిటిషన్‌పై నేడు విచారణకు చాన్స్

అమరావతి, ఆంధ్రప్రభ : గాదె సాయికృష్ణ కేసులో నిందితుడైన సీఐ నాగరాజు జ్యుడీషియల్ రిమాండ్‌ను విజయవాడ కోర్టు ఆగస్టు 11 వరకు పొడిగించింది. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న నాగరాజును సిట్ అధికారులు వర్చువల్‌గా కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా, నాగరాజును ఏడు రోజుల పాటు విజయవాడ సిట్ కార్యాలయంలో విచారించేందుకు సుప్రీంకోర్టు ఇటీవల అనుమతి ఇచ్చింది. అయితే మిగిలిన షరతులపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సిట్ రివ్యూ పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. మరోవైపు, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ నాగరాజు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా, దీనిపై బుధవారం విచారణ జరిగే అవకాశం ఉంది.

వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు

అమరావతి,ఆంధ్రప్రభ: ఉన్నత విద్యా రంగంలో పనిచేసే ఉద్యోగులు, పారిశ్రామిక నిపుణుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ప్రభుత్వం అనుమతించింది. ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా 2026-2027 నుంచి ఈ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. అనుమతించిన కోర్సుల్లో ఇంజనీరింగ్ టెక్నాలజీ (యూజీ, పీజీ), మేనేజ్మెంట్ (ఎంబీఏ), ఎంసీఏ ఉన్నాయి. కోర్సుల్లో ప్రవేశాలను రాష్ట్ర రిజర్వేషన్ విధానం, యూనివర్సిటీ అనుబంధ నిబంధనలు, ఏఐసీటీఈ మార్గదర్శకాలకు లోబడి నిర్వహించాలని ఉన్నత విద్యాశాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

అమెరికా- ఫ్రాన్స్ దౌత్య ఘర్షణ

- ఐక్యరాజ్యసమితిలో పరస్పరం వాదనలు
- ఫ్రాన్స్ ప్రసంగ సమయంలో అమెరికా ప్రతినిధుల వాకౌట్

న్యూయార్క్: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో అమెరికా, ఫ్రాన్స్ మధ్య తీవ్ర దౌత్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఫ్రాన్స్ ప్రతినిధి ప్రసంగిస్తున్న సమయంలో అమెరికా దౌత్యవేత్తలు సమావేశం నుంచి బయటకు వెళ్లడం అంతర్జాతీయ వేదికపై చర్చనీయాంశంగా మారింది. ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై జరిగిన భద్రతా మండలి అత్యవసర సమావేశంలో ఈ ఘటన జరిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనపై ఫ్రాన్స్ చేసిన మానవ హక్కుల విమర్శలను నిరసిస్తూ అమెరికా ప్రతినిధులు వాకౌట్ చేశారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషనర్ వోల్కర్ టర్క్ పదవీకాలాన్ని పొడిగించే విషయంలో అమెరికా వ్యతిరేకంగా ఓటు వేయగా, ఫ్రాన్స్ దీనిపై తీవ్ర విమర్శలు చేసింది. అమెరికా వైఖరిని ప్రశ్నిస్తూ ఫ్రాన్స్ వ్యాఖ్యలు చేయడంతో ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఫ్రాన్స్ వ్యాఖ్యలను అమెరికా "అవమానకరమైనవి, పక్షపాత పూరితమైనవి"గా అభివర్ణించింది. అమెరికా దౌత్య అధికారులు ఫ్రాన్స్‌పై "నైతిక ఉపన్యాసాలు ఇవ్వడం" అంటూ విమర్శలు చేశారు. చారిత్రకంగా అమెరికా, ఫ్రాన్స్ నాటో మిత్రదేశాలుగా ఉన్నప్పటికీ, మానవ హక్కులు, అంతర్జాతీయ సంస్థల పాత్ర, భద్రతా విధానాలపై ఇటీవల విభేదాలు పెరుగుతున్నాయి. ఈ వాకౌట్ రెండు దేశాల మధ్య ఉన్న దౌత్య ఉద్రిక్తతలకు కొత్త సంకేతంగా భావిస్తున్నారు. ఫ్రాన్స్ మాత్రం ఐక్యరాజ్యసమితి లక్ష్యాలు, శాంతి, మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేసింది.

జార్ఖండ్‌లో 16 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఢిల్లీ: జార్ఖండ్‌లో మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఐదుగురు మహిళలతో సహా 16 మంది మావోయిస్టులు మంగళవారం రాంచీలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. రెండు ఏకే-47 రైఫిల్స్ సహా ఇతర ఆయుధాలను అప్పగించారు. లొంగిపోయిన వారిలో ఆరుగురిపై మొత్తం రూ. 39 లక్షల రివార్డు ఉందని సీనియర్ అధికారి తెలిపారు. లొంగిపోయిన వారిలో సంతోష్ మహతో అలియాస్ వాసుదేవ్ కూడా ఉన్నారని, ఇతనిపై 128 కేసులు నమోదై ఉన్నాయని మరియు రూ. 15 లక్షల రివార్డు ఉందని ఆయన పేర్కొన్నారు. వీరిలో ఐదుగురు మహిళా సభ్యులు కూడా ఉన్నారు. నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) ప్రాంతీయ కమిటీ సభ్యుడైన సంతోష్ మహతో లొంగిపోవడం జార్ఖండ్ పోలీసులకు ఒక గొప్ప విజయమని డీజీపీ తదాష మిశ్రా పేర్కొన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 128 కేసుల్లో సంతోష్ నిందితుడిగా ఉన్నాడు. లొంగిపోయిన మవోస్టులందరికి చట్టపరంగా పునరావాసం కల్పిస్తామన్నారు.

ఇరాన్ దాడులతో కువైట్ కలవరం

- సౌదీ-పాక్ తరహా రక్షణ ఒప్పందం వైపు అడుగులు

న్యూఢిల్లీ: మధ్యప్రాచ్యంలో భద్రతా పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్న నేపథ్యంలో కువైట్ కలవరం చెందుతోంది. ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులతో తీవ్రంగా ప్రభావితమైన కువైట్ తన రక్షణ వ్యూహాన్ని బలోపేతం చేసే ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ క్రమంలో ఇప్పటికే సౌదీ అరేబియాతో ఉన్న "నాటో తరహా" పరస్పర రక్షణ ఒప్పందం మాదిరిగానే పాకిస్థాన్‌తో కూడా విస్తృత రక్షణ ఒప్పందం కుదుర్చుకునే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. కువైట్, పాకిస్థాన్ మధ్య 2023 నుంచి పరిమిత స్థాయిలో రక్షణ సహకార ఒప్పందం అమల్లో ఉంది. అయితే తాజా ప్రాంతీయ భద్రతా సవాళ్ల నేపథ్యంలో దాన్ని మరింత విస్తరించాలని కువైట్ భావిస్తోంది. ఈ చర్చల్లో సైనిక శిక్షణ, గూఢచారి సమాచార మార్పిడి, రక్షణ సాంకేతికత, ఆయుధాల కొనుగోలు వంటి అంశాలు ప్రధానంగా ఉన్నట్లు తెలుస్తోంది. కువైట్ వేలాది మంది పాకిస్థాన్ సైనికులు, యుద్ధ విమానాలు, డ్రోన్లు, వాయు రక్షణ వ్యవస్థలు కోరుతున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం కువైట్‌కు యుద్ధ దళాలను పంపే ఆలోచన లేదని పాకిస్థాన్ భద్రతా వర్గాలు స్పష్టం చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల మధ్య ప్రత్యక్షంగా ఏ యుద్ధంలోనూ ఇరుక్కోకుండా ఉండాలనే వ్యూహాన్ని ఇస్లామాబాద్ అనుసరిస్తోంది. రక్షణ చర్చలతో పాటు ఇంధన భద్రత, పెట్టుబడుల అంశాలపైనా రెండు దేశాలు చర్చిస్తున్నాయి.

హైడ్రాపై తగ్గేదే లేదు

- హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తాం
- తప్పుడు పత్రాలతో కోర్టును తప్పుదోవపట్టించారు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ బ్యూరో : హైడ్రా విషయంలో ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములు, పార్కుల ఆక్రమణలను తొలగించడంలో హైడ్రా సమర్థంగా పనిచేస్తోందని, దీన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం.. కబ్జాదారులు తప్పుడు పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు, చెరువులను పరిరక్షించడమే హైడ్రా లక్ష్యమని, కోర్టులపై తమకు పూర్తి గౌరవం ఉందని చెప్పారు. హైకోర్టు ఆదేశాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ప్రశ్నాపత్రాల లీకేజీలపై కఠిన చర్యలు

ప్రశ్నాపత్రాల లీకేజీలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న కోచింగ్ సెంటర్లపై దేశవ్యాప్తంగా కఠిన విధానం అవసరమని సూచించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను యూపీఎస్సీ తరహాలో ప్రక్షాళన చేసి పారదర్శకంగా నియామకాలు చేపట్టామని తెలిపారు.

అమెరికా న్యూజెర్సీలో రోడ్డు ప్రమాదం

- ఆగివున్న కారును వెనక నుంచి ఢీ కొట్టిన మరో కారు
- తెలంగాణ టెక్కీ దీపారెడ్డి దుర్మరణం

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ: అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శ్రీపతి దీపారెడ్డి(44) దుర్మరణం చెందారు. రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన దీపారెడ్డి భర్త రామకృష్ణారెడ్డితో కలిసి న్యూజెర్సీలో నివాసముంటున్నారు. వీరిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పని చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో, వారు ప్రయాణిస్తున్న కారు సిగ్నల్ వద్ద నిలిచినప్పుడు, వేగంగా వచ్చిన మరో వాహనం వారి కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీపతి దీపారెడ్డి ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. ఈ సంఘటనతో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం అలముకుంది. ఈ ప్రమాదం సమాచారం తెలుసుకున్న ఆకుతోట పల్లి గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న స్థానిక న్యూజెర్సీ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ప్రమాదం అమెరికాలో తీవ్ర కలకలం రేపింది, దీపారెడ్డి భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషాదంలో ఆమె కుటుంబానికి మద్దతుగా నిలవడానికి స్నేహితులు, బంధువులు ముందుకు వస్తున్నారు. వారు ఆమెను మర్చిపోలేరు, మరియు ఆమె జీవితాన్ని స్మరించుకుంటూ, ఆమెతో ఉన్న అనుభవాలను పంచుకుంటున్నారు. ఈ సంఘటనతో పాటు, అమెరికాలో భారతీయులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు కూడా చర్చనీయాంశంగా మారాయి.ఈ ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయో, వాటి నివారణకు ఏ విధంగా చర్యలు తీసుకోవాలో అనే అంశంపై చర్చిస్తున్నారు.

MANAPPURAM FINANCE LTD.

CIN : L65910KL1992PLC006623
Registered Office: W - 4/ 638A, Manappuram House, P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

వేలం నోటీసు

ప్రజలకు సాధారణంగా మరియు తనఖాపెట్టినవాళ్ళకు ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ కింద తెలియజేయబడిన అకౌంట్‌లలో తాకట్టుపెట్టిన బంగారం ఆభరణాలకు 17.08.2026 న ఈ క్రింద ఇవ్వబడిన మా శాఖల యందు ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించాలని ప్రతిపాదించడమైనది. రిజిస్టర్డు లేఖల ద్వారా కోరినప్పటికీ రుణం చెల్లించడంలో విఫలమైన కస్టమర్‌లకు చెందిన బంగారం ఆభరణాలను మేము వేలంవేస్తున్నాము. వేలంవేయని వస్తువులను మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేదిక లేదా తేదీలో (ఏదైనా ఉంటే) మార్పులు ఉంటే మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే వేలం కేంద్రంలో మరియు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుంది.

తాకట్టుల జాబితా:

అమలాపురం, 0106400700045511, 5789, 6041, 7530, 0106400730013007, 0265, 0266, 0267, 0270, 0271, 0273, 0277, అంబాజీపేట, 0120110700031900, 2397, 2877, 3269, 3481, 3656, 3826, 3929, 4327, 4605, 4618, 6403, 6405, 6407, 0120110730009317, 9462, 9483, 9484, 9575, 4015, 4016, 4018, 4019, 4020, 4022, 4025, ద్రాక్షారామం, 0122420730007842, 8656, 8658, గొల్లపాలెం, 0135210700023722, 3831, 3941, 4207, 4288, 4293, 4332, 5545, 0135210730008852, 8959, 8999, 9585, 9586, కొత్తపేట, తూర్పు గోదావరి, 0120410700030713, 1621, 1780, 2120, 2352, 0120410730010497, 0585, 1593, 5478, 5479, 5480, 5481, 5487, 5488, 5490, 5494, మల్కీపురం, 0130800700033811, 3983, 4104, 5043, 0130800730006682, 6788, 8562, 8563, 8564, 8565, 8566, 8568, 8569, రావులపాలెం, 0113960700038455, 8481, 9328, 9376, 9525, 9756, 9792, 9884, 0124, 0212, 0227, 0576, 0623, 0638, 0691, 0795, 0867, 0904, 0940, 0963, 0969, 2463, 0113960730008589, 8710, 8711, 8712, 0281, 4613, 4614, 4616, 4618, 4621, 4622, 4623, 4624, 4625, రాజోలు, 0115050700028882, 9496, 0504, 0505, 1111, 1372, 0115050730008876, 0560, 4287, 4289, 4294, తాడిపక తూర్పు గోదావరి, 0134870700024004, 4360, 4542, 4611, 5587, 0134870730018666, 8667, 8669, 8671, 8672, తూర్పు గోదావరి, ఎపిఐఐసి-కాకినాడ, 0117260700037596, 7879, 8788, 8892, 8910, 0117260730015474, 0254, 0485, 8347, 8349, 8350, 8352, 8355, 8356, 8357, 8359, 8360, బానుగుడి సెంటర్, 0125630700026975, 7716, 7813, 7896, 8960, 8963, 9072, 0125630730019607, 9608, 4909, 4916, 4918, 4919, 4921, 4922, 4926, 4927, 4928, 4929, బానుగుడి జంక్షన్, 0113170700024359, 5482, 6322, 6500, 7562, 7563, 0113170730013658, 3809, 8112, 8116, దేవి చౌక్ సెంటర్- రాజమండ్రి, 0105350700058897, 9622, 0058, 0151, 0316, 0395, 0430, 0435, 1247, 0105350730011225, దేవిచౌక్, 0126250700029668, 0126250730012896, 2897, 2898, గాంధీపురం, రాజమండ్రి, 0122970700027137, 7788, 8276, 8281, 8437, 8611, 8816, 8862, 8974, 0122970730008772, 8773, 8774, 8905, 9071, 9468, 9792, 1957, 1958, గణేష్ చౌక్, నిడదవోలు, 0124940700035448, 6861, 7214, 8442, 8565, 8605, 8681, 8685, 9889, 0087, 0124940730026854, 6855, 6856, 6857, 6858, 6859, 6860, ఇన్నీసుపేట, రాజమండ్రి, 0134160700024405, 4883, 5201, 5208, 5285, 5480, 6626, 0134160730013370, 3372, 3373, 3374, 3375, జె.పి.రోడ్డు, రాజమండ్రి, 0101460700777790, 7935, 8240, 8469, 8606, 8958, 9369, 9507, 0508, 0101460730012180, 2777, 3542, 4331, 7407, 7411, 7412, 7414, 7415, 7416, జగన్నాథపురం, 0110210700037954, 0110210730018785, 8786, 8788, జగ్గంపేట, తూర్పు గోదావరి, 0132150700039231, 0384, 0737, 1006, 1292, 1382, 1820, 3181, 3195, 3484, 3632, 3709, 3899, 3934, 3944, 3954, 4010, 4160, 4473, 4524, 4536, 0132150730018165, 8331, 8929, 9250, 0752, 1017, 1477, 1835, 1851, 7552, 7553, 7554, 7555, 7563, 7564, కరమాననగరి, కాకినాడ, 0123870700024741, 5320, 0123870730017709, 8788, 2155, 2158, 2163, కత్తిపూడి బ్రాంచి, గోదావరి తూర్పు, 0135430700023101, 3679, 5262, 5647, 5716, 6222, 6250, 6271, 6513, 6640, 6696, 0135430730007203, 8842, 2653, 2655, 2656, 2657, 2658, 2662, 2663, 2664, కొంకపల్లి, ఎ.పి., 0120100700034627, 5481, 5609, 0120100730011222, 9768, కోరుకొండ రోడ్డు-రాజమండ్రి, 0116400700038072, 8606, 0116400730015891, 5937, 5938, 5939, 5940, 6632, 7015, 7407, 9027, 7389, 7390, 7391, 7392, 7393, 7394, 7395, 7398, 7399, 7401, 7402, 7403, 7405, మండపేట, 0103580700058267, 8794, 8895, 9193, 0501, 0819, 2558, 2762, 3016, 3181, 3264, 3268, 3566, 3577, 3686, 3745, 3799, 3863, 3891, 3895, 3924, 3934, 5794, 5796, 0103580730014619, 5817, 1860, 1861, 1862, 1863, 1865, 1876, 1877, 1879, నల్లజెర్ల, 0130790700034655, 5141, 0130790730022463, 7975, నిడదవోలు, 0102580700760138, 0433, 0651, 1058, 1117, 2164, 0102580730019562, 9604, 2503, 2504, 2505, 2506, పెద్దాపురం, 0115160730022065, 2069, 2075, 0115160750000246, పిఠాపురం, తూర్పు గోదావరి, 0123770700028748, 0034, 0123770730011688, 3725, 4423, 7302, 7304, 7306, రామారావుపేట, 0122930700026620, 6691, 6858, 6962, 0122930730022413, 2415, 2418, 2419, సామర్లకోట, 0112980700034752, 6107, 0112980730040864, 0865, 0866, 0867, 0868, 0869, 0870, 0871, 0872, 0874, 0876, 0893, 0895, 0896, 0897, సూర్యారావుపేట, కాకినాడ, 0101430700742996, 3511, 4281, 0101430730019930, 4059, 4061, 7379, టెంపుల్ స్ట్రీట్, కాకినాడ, 0118480700023250, 3272, 3315, 3330, 3333, 3339, 3356, 0118480730012314, తాడితోట, 0109910700055434, 5435, 9512, 0068, 0205, 1140, 1299, 1693, 2312, 3774, 3776, 0109910730012132, 3810, 8175, 8176, 8177, 8182, 8183, తుని, 0115920700054375, 5214, 5553, 5888, 6026, 6076, 6149, 0115920730017053, 3019, 3020, 3023, 3024, 3028, ఉప్పాడ బస్టాండు, పిఠాపురం, 0129650700034727, 5881, 6211, 6243, 6347, 7074, 0129650730019471, 8083, 8084, 8086, 8087, 8092, 8095, 8104, 8105, 8106, వి.ఎల్.పురం, 0115930700062976, 3997, 4086, 4575, 4937, 5151, 6341, 6554, 6636, 6927, 7003, 7039, 7167, 7191, 7422, 7470, 7520, 7597, 7624, 7811, 7885, 7968, 8029, 8072, 8147, 8161, 8163, 8182, 9708, 0115930730012734, 3326, 3923, 4206, 4247, 5194, 6585, 6980, 6983, 6992, వలసపాకల, కాకినాడ, 0122560700030648, 0122560730022856, 2857, 2858, 2859, 2860, 2866, 2868, 2869, 2871, యానాం, 0123230700026089, 0123230730008970, 0773, ఏలేశ్వరం, 0121730700042138, 3245, 3426, 3895, 4472, 4477, 5197, 5306, 5658, 5907, 6026, 6051, 6177, 6541, 6585, 7957, 0121730730007770, 9910, 1216, 1823, 6262, 6268, 6269, హనుమాన్ జంక్షన్, 0102710700779778, 2426, 2719, 2736, 3523, 3776, 3800, 3939, 4280, 4295, 0102710730011803, 2031, 4592, 4593, 4977, 5774, 2932, 2935, 2936, 2937, 2939, రామచంద్రాపురం, 0103630700741999, 3234, 3235, 3237, 0103630730008199, 4803, 4810, 4813, 4816, పశ్చిమ గోదావరి, ఆకివీడు, పశ్చిమ గోదావరి, 0119530700031589, 2714, 3024, 3064, 3079, 3455, 3671, 3985, 4088, 4192, 4342, 4405, 4722, 5889, 5893, 0119530730008698, 2892, 2894, 2895, అత్తిలి, పశ్చిమ గోదావరి, 0131760700018636, 8733, 8832, 8915, 9248, 9491, 9566, 9725, 0836, 1003, 0131760730004970, 6288, 8940, 8941, 8942, 8944, 8945, 8946, 8950, 8951, 8953, 8955, 8956, భీమవరం జె.పి.రోడ్డు, 0109370700052454, 3399, 5829, 5901, 6005, 6373, 6402, 6467, 0109370730016754, 8903, 2541, 2542, 2545, 2546, 2547, 2551, 2552, 2556, 2557, 2558, 0200, భీమవరం పిపి రోడ్డు, 0109230700042060, 2115, 2310, 2370, 0109230730011384, 1405, 6612, 6613, 6615, 6623, దేవరపల్లి, పశ్చిమ గోదావరి, 0132060700044957, 6487, 6803, 6919, 6928, 7137, 7168, 7331, 7359, 7557, 7641, 7643, 7651, 7697, 7720, 9170, 0132060730021448, 1457, 1689, 3143, 3201, 3241, 3275, 7220, 7229, 7233, ఏలూరు, 0101440700739496, 9935, 1651, 0101440730009828, 0851, 0870, 4573, 4574, 4580, 4582, 4583, 4584, 4585, 4586, 4587, ఏలూరు ఆర్.ఆర్.పేట, 0112850700041967, 5079, 5803, 5805, 5833, 5846, 5868, 0112850730018062, 5711, 5712, 5713, 5714, 5718, 5719, 5721, 5722, 5723, 5725, 5727, 5731, 5732, గొల్లగూడెం, తాడేపల్లిగూడెం, 0124780700041358, 3399, 5271, 6246, 6447, 6586, 6868, 0124780730024369, 4425, 1698, 1699, 1707, 1708, 1714, 1715, 1716, 1724, 1725, 1726, 1731, 1732, 1733, 1734, 1735, 1736, 0307, జంగారెడ్డిగూడెం, 0112420700073234, 3264, 3382, 3658, 4472, 5440, 5920, 6034, 6424, 6450, 6529, 6539, 6612, 6786, 6905, 7059, 7167, 7424, 7488, 7634, 7898, 8002, 8129, 8133, 0112420730021781, 2510, 3649, 4215, 4915, 5844, 5845, 5846, 6325, 6399, 6419, 6549, 7012, 7126, 5263, 5268, 5271, 5273, 5274, 5276, 5277, పేటపాలకొల్లు, 0131550700020533, 0776, 0822, 0131550730009857, 1476, 2220, 2307, నర్సాపురం, 0113810700021866, 1958, 2187, 2231, 0113810730011445, 1446, 1447, 1448, 1449, 1450, 1451, పాలకొల్లు, 0113090700038080, 8150, 8556, 0013, 0202, 0470, 0499, 0113090730022305, 3527, 4017, 6752, పెనుగొండ, 0132000700025386, 0132000730011908, 1910, సనివారి పేట, 0134040700015926, 5957, 7113, 0134040730007906, 6504, 6507, 6508, 6509, 6516, 6517, 6518, స్టీమర్ రోడ్డు, నరసాపురం, 0133800700014229, 4264, 4268, 4338, 4426, 4711, 4730, 5348, 5441, 0133800730012124, 2125, సండే మార్కెట్, భీమవరం, 0123430700029763, 9803, 9822, 0166, 0496, 0500, 0623, 0677, 0123430730011588, 9069, 9070, 9071, 9073, 9080, 9082, 9083, తాడేపల్లిగూడెం, 0102560700758827, 2561, 2562, 2597, 2647, 0102560730015372, 2548, 2559, 2561, 2565, తణుకు, 0106350700070251, 0304, 0975, 1991, 2196, 2827, 3788, 4674, 4677, 4957, 5800, 5849, 5888, 7640, 0106350730023576, 3709, 3834, 0378, 0379, 0380, 0393, 0394, 0395, 0396, 0397, 0398, టైటస్ నగర్, ఏలూరు, 0133020700011817, 2363, 2702, 3097, 3344, 3345, 3376, 3467, 5616, 0133020730016674, 8346, 8347, 7557, 7561, 7566, 7570, 7575, 7576, 7577, 7580, 7581, 7584, 7585, 7586, 7587, 8048, 0221, వీరవాసరం- పశ్చిమ గోదావరి, 0133970700022125, 2543, 2544, 3576, 3850, 3962, 4610, 4627, 4741, 4789, 0133970730006857, 7708, 8105, 8106, 8272, 8328, 1383, 1384, 1386, 1387, 1388, వేల్పూరు రోడ్డు, తణుకు, 0122730700033753, 7386, 0122730730012089, 3695, 5049, 5125, 9618, 9619,

పై వేలంలో పాల్గొనడానికి ఇష్టపడే వ్యక్తులు ఈ క్రింది వాటికి కట్టుబడి ఉండాలి: ఆసక్తిగల బిడ్డర్లు వేలం జరిగిన రోజున EFT/RTGS ద్వారా EMD (విఫలమైన బిడ్డర్లకు తిరిగి చెల్లించుబడుతుంది)గా రూ. 10,000/సమర్పించాలి. బిడ్డర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యేఐఈ కార్డు/పాన్ కార్డును తీసుకురావాలి. మరిన్ని వివరాలకు 9072607147నంబర్‌ను సంప్రదించండి

అధీకృత అధికారి
మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున